Assembles of the Living Elohim (1 Tim 3:15) India presents.......

సత్యము సంతవీధిలో పడియున్నది, ధర్మము లోపల ప్రవేశింపనేరదు..యెషయా 59:14

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**

To :

Head office:
Editor & Publisher
Bro. Isaac E. Kusuma
MALIKIPURAM - 533 253
E.G. Dist. (A.P.) India.

Website: www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Phone : 98493 85038

VOLUME : 13 AV-ELUL 5773 (JULY 2012) PAGES:4 ISSUE 168

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మత-శాఖల వారి కొరకు కాదు

# మీరు చేసేది ఎవరి సువార్త?

## ఆది అపోస్తలుల సువార్తా లేక అపవాది సువార్తా?

**– మెస్సీయ కృపనుబట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్తకాదు గాని, మెస్సీయ సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు. మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన మరియొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవునుగాక. మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్తనుగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించినయెడల వారడు శాపగ్రస్తుడవును గాక** గలతీ 1:6-9

ఏమిటీ భిన్నమైన సువార్త? మెస్సీయ సువార్తను చెరుపగోరి కలవరపరిచే ఈ సువార్త ఏమిటి? మరియొక సువార్త ఏమిటి? అని పరిశీలిస్తే, గలతీ పత్రిక అంతా **"సున్నతి"**కి వ్యతిరేకంగా వ్రాయబడిన పత్రిక. ఈ **"సున్నతి"** అనే తప్పుడు సువార్త కపటసహోదరుల వలన కలిగినదని (గలతీ 2:4) సౌలు వ్రాస్తున్నాడు. అపోస్తలుల కాలంలో **"సున్నతి"** అనునది అబద్ధబోధకుల బోధ చదవండి అII.కార్య 15:1-5. ఆ అబద్ధికులతో అపోస్తలులు సిటింగ్‌వేసి కూర్చుని చర్చించిన తర్వాత మొట్టమొదటిగా పత్రిక వ్రాసి పంపినది **"సున్నతి"**కి వ్యతిరేకమైన పత్రిక. అII.కార్య 15:6-35. అన్యజనులకు **"సున్నతి"** అవసరం లేదని అపోస్తలులు బోధించారు. ఈ సత్యమును గ్రహించక చాలామంది సోదెగాళ్లు యషువ మెస్సీయ నామంలో కూడా ఉండి **"సున్నతి"** పొందమని తప్పుడు బోధలు చేస్తున్నారు. సున్నతులు చెయ్యించుకుంటూ శాపగ్రస్తులైనారు (గలతీ 1:8,9) ఇలాంటి శాపగ్రస్తుల ద్వారా మోసపోయిన గలతీయులకొరకే అపోస్తలుడైన సౌలు గలతీ పత్రిక వ్రాసాడు.

ధర్మశాస్త్రం, ధర్మశాస్త్రం అంటూ సోదె వల్లించే ఈ సోదెగాళ్లు **(సున్నతి సంబంధులు)** అపోస్తలుల బోధకు వ్యతిరేకమైన బోధలు చేయడం చాలా విడ్డూరంగా ఉంది. మనకు తోరా (ధర్మశాస్త్రం) చెప్పినట్లుగా చెయ్యాలా? లేక అపోస్తలుడైన సౌలు చెప్పినట్లు చెయ్యాలా? అని పనికిమాలిన ఎదురు ప్రశ్నలు వేస్తూ ఉంటారు, పైగా అపోస్తలుడైన సౌలును, ఆయన వ్రాతలను సహితం తప్పు అని ఖండించడానికి కూడా వెనుకాడరు. ఈ అబద్ధబోధకులను చూసి అంత కంగారుపడవలసింది ఏమీ లేదు.

యషువ మెస్సీయ కాలంలో శాస్త్రులు, పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు, రాజ్యాధినేతలు మొIIగు వారంతా **పులిసినపిండి** అని మెస్సీయ బోధించాడు. రాజకీయ నాయకులను మెస్సీయ **నక్కలుగా** వర్ణించాడు. మెస్సీయ వచ్చి ఎన్నో మార్పులు చేసాడు. వారైతే పులిసిపోయినపిండి అనే బోధ మత్తులో చచ్చి భ్రష్టులైపోయారు. మెస్సీయ అనంతరము శిష్యుల కాలంలో శాస్త్రులు, పరిసయ్యులు, సద్దుకయ్యులు మొIIగు వారి సంతానమైన వారు అదే పులిసినపిండి బోధతో నింపబడి అపోస్తలులకు వ్యతిరేకంగా నిలిచారు. ఎంతసేపూ ఏదో పెద్ద గొప్ప భక్తుల్లా నటించిన వీరు-వీరి పితరులు తోరా (ధర్మశాస్త్రం)లో వ్రాయబడిన మెస్సీయను కనుగొనలేకపోయారు. ఇలాంటి సోదెగాళ్ల కోవకు చెందినవారే యావె, యషువ మెస్సీయ అంటూ **"సున్నతులు"** చేయించుకొని, సున్నతులు చేయిస్తూ మన మధ్య సంచరిస్తున్న కపట సహోదరులు. గొఱ్ఱెచర్మం ధరించిన తోడేళ్లు (మత్తయి 7:15, అII.కార్య 20:29,30) వీళ్లు ఎంతసేపూ వంకర మాటలు మాట్లాడుతూ మనుష్యుల్ని (విశ్వాసుల్ని) దారి తప్పించేస్తూ భిన్నమైన సువార్త తట్టుకు త్రిప్పుతూ ఉంటారు. చాలా తొందరగా వీళ్లు ప్రజల్ని తప్పుడు మార్గానికి మళ్లించేస్తూ ఉంటారు. గట్టిగా **"సున్నతి"** గూర్చి నిలదీసి అడిగితే, వాక్యం ద్వారా జవాబు చెప్పలేక ఏదో మెడికల్‌గా మంచిదని చెయ్యించుకున్నామండి అని చెప్పి జారుకుంటారు. ఏది ఏమైనా వీళ్లు **(సున్నతిసంబంధులు)** మాత్రం అపోస్తలులకాలంలోనే అబద్ధబోధకులు, గనుక వీరి విషయమై విశ్వాసులు జాగ్రత్తపడవలసివుంది.

– ఈ రోజుల్లో ప్రతీవాడూ సువార్త, సువార్త, సువార్త అంటూ సువార్త చేసేస్తున్నాడు. అయితే వీళ్లు చేసేది ఏ సువార్త? సువార్త రెండు రకములని గలతీ 1:6-9 వచనముల ద్వారా మనకు బోధపడుతుంది. పరమతండ్రి సువార్త మరియు సాతాను సువార్త అనునవి కలవు. పరమతండ్రి సువార్తకు సేవకులు ఉన్నట్లే, సాతాను సువార్తకు కూడా సేవకులు ఉన్నారు.

**– ఇది ఆశ్చర్యము కాదు; సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వారి పరిచారకులును నీతిపరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారు మెస్సీయయొక్క అపోస్తలుల వేషము ధరించుకొనినవారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునై యున్నారు** 1కొరింథీ 11:14,15 గనుక :-

| పరమతండ్రి సువార్త | సాతాను సువార్త |
|---|---|
| 1. పరమతండ్రి సువార్త ఉంది గలతీ 1:8,9 | 1. సాతాను సువార్త ఉంది గలతీ 1:6,8,9 |
| 2. పరమతండ్రికి పరిచారకులు ఉన్నారు ఎఫెస్సీ 4:13,14<br>– అపోస్తలులు................ మత్తయి 10:2-4<br>– ప్రవక్తలు.................... అII.కార్య 11:27<br>– సువార్తికులు................ అII.కార్య 21:8<br>– కాపరులు.................. యోహాను 21:15<br>– ఉపదేశకులు.............. 1కొరింథీ 15:1-3 | 2. సాతాను సేవకు, సాతాను సువార్తకు పరిచారకులు ఉన్నారు. 2కొరింథీ 11:13-15<br>– దొంగ అపోస్తలులు.......... ప్రకటన 2:2<br>– అబద్ధప్రవక్తలు................ మత్తయి 7:15<br>– తప్పుడు సువార్తికులు........ గలతీ 1:6-9<br>– దొంగ కాపరులు............ అII.కార్య 20:29<br>– అబద్ధ ఉపదేశకులు.......... ఎఫెస్సీ 4:14 |
| 3. బండమీద పునాది ఉంది | 3. ఇసుక పునాది ఉంది |
| 4. సత్యసువార్త ఉంది | 4. భిన్నమైన సువార్త ఉంది |
| 5. పరమతండ్రి సమాజమందిరాలు ఉన్నాయి | 5. సాతానుకి కూడా సమాజమందిరాలున్నాయి |
| 6. పరమతండ్రికి పొలము ఉంది | 6. వీడికి పొలము లేదు.వీడు కౌజుపిట్టగాడు.ఆయన పొలంలోనే చల్లుతాడు గురుగులు |
| 7. ఆయన సేవకులు గోధుమలు చల్లుతారు | 7. వీడి సేవకులు గురుగులు చల్లుతారు |
| 8. ఆయన సేవకులు సమాజముల దూతలు | 8. వీడి సేవకులు సమాజములలో క్రూరమైన తోడేళ్లు |

| పరమతండ్రి సువార్త | సాతాను సువార్త |
|---|---|
| 9. ఆయనకు ఒకే ఒక నామము ఉంది. అది భాష భాషకు దేశదేశమునకు మారనిది. నిర్గమ 3:15 | 9. డూప్లికేట్ పేరు కలిగి ఉన్నాడు |
| 10. ఆయన ఒక్కడే అని బోధించారు ద్వితీ 6:4 | 10. ఆయన త్రిత్వము దిత్వము అని బోధించుట |
| 11. కాలములను పండుగలను ఏర్పాటుచేసాడు లేవీ 23వ అధ్యాయము, యోబు 24:1 | 11. కాలములను పండుగలను మార్పుచేసాడు దానియేలు 7:25 |
| 12. ఆయన మారడు, ఆయన పేరు మారదు | 12. తర్జుమా రూపంలో మార్చాడు |
| 13. మ్రానుపై మూడు భాషలలో వ్రాసాడు<br>1. హెబ్రీ 2. గ్రీకు 3. రోమా (యోహాను 19:20) | 13. సిలువపై ఒకే ఒక్క భాషలో వ్రాసాడు **INRI** |
| 14. క్యాలెండరును ప్రవేశపెట్టాడు<br>1. నీసాన్/అబీబ్<br>2. జీఫ్/ఇయ్యార్<br>3. సీవాన్<br>4. తమ్మూజ్<br>5. అవ్<br>6. ఏలూల్<br>7. ఏతనీమ్/టిష్రీ<br>8. బూల్/మార్హెసెవాన్<br>9. కిస్లేవ్<br>10. టెబెత్<br>11. శెబాట్<br>12. ఆదార్ | 14. డూప్లికేట్ క్యాలెండరును అలవాటు చేసాడు<br>1. జనవరి<br>2. ఫిబ్రవరి<br>3. మార్చి<br>4. ఏప్రిల్<br>5. మే<br>6. జూన్<br>7. జూలై<br>8. ఆగష్టు<br>9. సెప్టెంబర్<br>10. అక్టోబర్<br>11. నవంబర్<br>12. డిశెంబర్ |
| 15. సువార్త ప్రారంభం యెరూషలేము నుండి | 15. రోమ్ నగరం నుండి |
| 16. కేఫా పెంతెకోస్తు నాడు 3000మందికి యషువ మెస్సీయ నామములో తవేలా (బాప్తీస్మము) ఇచ్చాడు | 16. పేతురు మొదటి పోపు అని, పితా పుత్ర పవిత్రాత్మ నామములో 3000మందికి చిలకరింపు ఇచ్చాడు |
| 17. హెబ్రీ భాషకు ప్రాధాన్యత | 17. గ్రీకు భాషకు ప్రాధాన్యత |
| 18. పరమతండ్రి సేవకులు అభిషిక్తులు | 18. సాతాను కూడా అభిషేకించబడిన కెరూబే, గనుక సాతానే తన సేవకులను అభిషేకించి పంపిస్తుంది. |
| 19. మెస్సీయ మరణం నీసాన్ 14న అని బోధించుట | 19. కాదు గుడ్‌ఫ్రైడే అని బోధించుట |
| 20. మెస్సీయ పునరుత్థానం నీసాన్ 17న అని బోధించుట | 20. ఈస్టర్ సన్‌డే అని బోధించుట |
| 21. మెస్సీయ మరణానంతరం సమాజం షబ్బాతున కూడినది లూకా 23:56 | 21. పునరుత్థానం ఆదివారం అని దారి తప్పించాడు |
| 22. పస్కానుండి పెంతెకోస్తువరకు 7 విశ్రాంతిదినములు పాటిస్తేనేగాని పెంతెకోస్తు (అII.కార్య 2:1) పండుగ రాదు<br>1. నీసాన్ 17 షబ్బాత్<br>2. నీసాన్ 24 షబ్బాత్<br>3. జీవ్ 1 షబ్బాత్<br>4. జీవ్ 8 షబ్బాత్<br>5. జీవ్ 15 షబ్బాత్<br>6. జీవ్ 22 షబ్బాత్<br>7. జీవ్ 29 షబ్బాత్<br>8. సీవాన్ 7 షబ్బాత్ (7×7=49+1=50)<br>9. సీవాన్ 8 పెంతెకోస్తు (అII.కార్య 2:1) | 22. పస్కా, పెంతెకోస్తు పండుగలతో సంబంధం లేదు. ఆ లెక్కలు గాని ఆ క్యాలెండర్ గాని వీరికి తెలియదు. ఒకవేళ తెలిసినా చెప్పరు. |
| 23. అపోస్తలులు మెస్సీయానిక్స్ (నజరీన్స్) హెబ్రీ లేఖనాల్లో చదవండి ఈ వాక్యాలు అII.కార్య 1:26, 26:28, 1పేతురు 4:16 | 23. క్రిస్టియన్స్ అంటే కేతలిక్స్ మరియు ప్రొటస్టెంట్స్ గ్రీకుబైబిల్లో చదవండి ఈ వాక్యాలు అII.కార్య 1:26, 26:28, 1పేతురు 4:16 |
| 24. మెస్సీయ ఆరోహణం అనంతరం సమాజం కూడినది వారముల పండుగ రోజున(అII.కార్య 2:1) | 24. ఆదివారం కూడుట మొదలుపెట్టిరి |
| 25. కేఫా 3000 మందికి తవేల (బాప్తీస్మము) ఇచ్చినది యషువ మెస్సీయ నామమున అII.కార్య 2:38 (బాప్తీస్మము అంటే నీటిలో ముంచి యివ్వడం) | 25. చిలకరింపు యివ్వడం అను మోసం ప్రవేశపెట్టినది. కేతలిక్స్, లూథరన్స్ మొIIగు శాఖలు చిలకరిస్తూ బాప్తీస్మం అనడం లేదా? |
| 26. ఆరాధన దినము షబ్బాత్ లూకా 23:56, అII.కార్య 13:42,44 | 26. ఈ సంఘాలన్నీ ఆదివారం తెరవబడతాయి. ఆదివారం పునరుత్థానమనే అబద్ధమును ప్రవేశపెట్టిరి |
| 27. మెస్సీయ పుట్టిన దినం పర్ణశాలల పండుగ దినము | 27. డిశెంబర్ 25 అని మోసం చేస్తున్నారు |
| 28. సాతాను తంత్రములను బాగుగా ఎరిగినవారు | 28. పరమతండ్రినే సాతాను అని సంబోధించు రకము |
| 29. అపోస్తలులు బోధించిన నామము యషువ మెస్సీయ (యావెయే రక్షకుడైన అభిషిక్తుడు) ప్రతితరములోనూ.. | 29. 2వ శతాబ్దం నుండి ఈసోస్ క్రిస్టోస్ అని పిలుచుట<br>1. (రక్షకుడు, అభిషిక్తుడు) అనీ |

| | |
|---|---|
| నేటివరకూ...మరియు లేఖనము ఫరోతో ఈలాగు చెప్పెను-**నేనునీయందునాబలము చూపుటకును, నానామముభూలోకమందంతట ప్రచురమగుట కును,అందునిమిత్తమే నిన్ను నియమించితిని** రోమా9:17 (యావె, యషువ మెస్సీయ నామము) | 2. 1380 నుండీ ఈసుక్రిస్టి అనీ<br>3. 1611 నుండి ఈసస్ క్రైస్ట్<br>4. 1700 నుండి జీసస్ క్రైస్ట్ అని<br>5. 1818 నుండి యేసుక్రీస్తు అని ఇలా పేరు తర్జుమా రూపంలో మారుస్తూ మోసగిస్తున్నారు |
| 30. వీరు ష్లికిమ్(అంటే పంపబడినవారు) ప్రత్యేకంగా పిలువబడి, నిర్ణయించబడినవారు | 30. వీరు పోపులు, బిషప్పులు ప్రతీ పనికిమాలినవారు ఇందులో యాజకులే |
| 31. యషువ మెస్సీయ ప్రజలకు పరమతండ్రికి మధ్యవర్తి. 1తిమోతి2:5,గలతీ3:20,యోబు 9:33 | 31. రోమన్ కథోలిక్ పోపు ప్రజలకు పరమతండ్రికి మధ్యవర్తి అని బోధించుట |
| 32. ఒకే ఒక్క ఎలోహీం అని బోధించుట ద్వితీ 6:4(షమా అంటారు ఇశ్రాయేలీయులు) | 32. దేవుడంటే ఒక్కడు కాదు ముగ్గురు అని పిత, పుత్ర పవిత్రాత్మ (కేథలిక్ వెర్షన్) తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ (ప్రొటెస్టెంట్ వెర్షన్) |
| 33. యషువ మెస్సీయ, అపోస్తలులు హెబ్రీలోనే మాట్లాడారు. అ॥కార్య 21:40, 22:2, 26:14 | 33. గ్రీకులో వ్రాసారని చెపుతారు కాని కాదు |
| 34. త్రిత్వము, త్రియేక దేవుడు అనేవి వీరికి తెలియవు | 34. త్రిత్వము అనేమాట 2వ శతాబ్దంలో టెర్టూలియన్ అనేవాడు మొదట ప్రవేశపెట్టాడు |
| 35. నిజమైన వారు ఉన్నారు అ॥కార్య 19:11,12 | 35. అనుకరించు అబద్దికులు ఉన్నారు. అ॥కార్య 19:13-16. ఈ అబద్దికులను సాతానే వాడుకుంటూ, సాతానే లొంగదీస్తాడు |

| | |
|---|---|
| 36. పడిపోని సేవకులు అన్ని సమయాల్లోనూ పరమతండ్రికి నమ్మకంగా జీవిస్తారు. పరలోకం చేరతారు | 36. పడగొట్టి ఎరచూపి తెచ్చుకుంటాడు. భ్రష్టులనుగాచేసి, బానిసలుగా వాడుకుంటాడు లేక ఆఖరున చంపేస్తాడు మత్తయి 27:3-5 |
| 37. సత్యసమాజములు స్థాపిస్తారు 1తిమోతి 3:15 | 37. కౌజుపిట్ట సంఘాలు (యిర్మీయా 17:11) కౌజుపిట్ట సేవకులను తయారుచేస్తాడు |
| 38. మంచిపోరాటం పోరాడతారు, పరుగు కడముట్టిస్తారు విశ్వాసమును కాపాడుకుంటారు 2తిమోతి 4:7 | 38. ఎరవేసి తెచ్చుకుంటాడు, పరమతండ్రి బిడ్డలను వ్యతిరేకంగా వాడుకుంటాడు. దేశదిమ్మరులుగా చేస్తాడు.ఆఖరున చంపేస్తాడు మత్తయి 27:3-5 |
| 39. హేతువడుగు వారికి సమాధానం చెపుతారు 1పేతురు 3:15,16, రాజుల యెదుట,ఘనుల యెదుట నిలబడతారు సామె 22:29, | 39. సైలెంట్ కిల్లర్స్ గనుక మౌనంగా ఉంటారు. కీర్తనలు 107:42. ఎప్పుడూ కుట్ర ఆలోచనలు ఆలోచిస్తూ కీడు కలిగించడానికే చూస్తూ ఉంటారు |
| 40. ఇరుకు మార్గము | 40. విశాలమార్గము |
| 41. రాజీపడనొల్లని ఆత్మ | 41. ఏ ఎండకు ఆ గొడుగు ఒగ్గురకం గల ఆత్మ |
| 42. వాక్యం మాత్రమే చెపుతారు వివేచన కలిగి జీవిస్తారు | 42. ఎదిరిస్తారు, శాపాలు కొని తెచ్చుకుంటారు |
| 43. ప్రత్యేకంగా ఉంటారు.పరిశుద్ధంగా జీవిస్తారు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై ఉంటారు | 43. భ్రష్టులుగా, అపవిత్రులుగా త్రాగుబోతులుగా, వ్యభిచారులుగా నానారకములైన చండాలమైన వారుగా జీవిస్తారు |
| 44. పస్కా(రొట్టె-ద్రాక్షారసము) సం॥నకు ఒక్కసారే **(-పూర్తి వివరములకై మమ్మును సంప్రదించండి)** | 44. నియామక కాలముతో సంబంధం లేకుండా ఎప్పుడుపడితే అప్పుడే రొట్టె-ద్రాక్షారసం ఇచ్చుట |

# బోధంటే ఏమిటి? విమర్శించి బోధింపవచ్చునా?

1. ఇది నీవు చేయవచ్చు కాని అది నీవు చేయకూడదు అని చెప్పుట............ ఆది 2:16,17
2. పరలోకపు తండ్రి నియమించిన న్యాయవిధులు ప్రజలకు తెలియపర్చుటం.. నిర్గమ 22:1
3. సృష్టికర్త యెడల భయభక్తులుగా ఉండదగిన మర్యాద నేర్పడం............... 2రాజులు 17:28
4. దుష్క్రియలు చేయక దుర్మార్గం విడిచిపెట్టేటట్లు త్రిప్పడం..................... దానియేలు 12:3
5. శ్రేష్ఠమైన చక్కని మార్గాన్ని తెలియపర్చడం................................. 1సమూ 12:23
6. తిరుగుబాటును, పాపములను తెలియపర్చుట.............................. యెషయా 58:1
7. దోషమును, పాపమును కనుపరచుచూ తీర్పు తీర్చు శక్తితో మాట్లాడుట.....మీకా 3:8
8. సమయోచితమైన చక్కని ఆలోచన చెప్పడం.................................. 1రాజులు 1:12
9. తప్పుని ఎత్తిచూపించి దానిని వదిలి బయటకు రమ్మని పిలుచుట............ యోహాను 15:22
10. హృదయ రహస్యములను బయలుపరిచే విమర్శ............................. 2కొరింథీ 14:24
11. అక్రమముగా నడుచుకొను వారికి బుద్ధి చెప్పడం............................ 1థెస్స 5:14
12. ధైర్యము చెడిన వారిని ధైర్యపరచుట......................................... 1థెస్స 5:14
13. బలహీనులకు చేయూత నిచ్చుట............................................... 1థెస్స 5:14
14. రహస్య పాపములను వెలుగులోనికి తీసుకు వచ్చుట......................... 2సమూ 12:12
15. వేషదారులకు బుద్ధి చెప్పడం................................................... మత్తయి 3:7
16. న్యాయం కానిది తెలియపర్చుటం............................................... మత్తయి 14:3,4
17. కొదువైన వాటిని చూపించుట................................................... మార్కు 10:21
18. లోపములను సరిదిద్దుట......................................................... తీతు 1:5
19. హేయక్రియలు తెలియపరచి తీర్పు తీర్చుట.................................. యెహెజ్కేలు 22:2
20. వాక్యం చెప్పి గ్రుడ్డివాని కన్నులు తెరుచుట................................ అ॥కార్య 26:18
21. సత్యమార్గమునకు మళ్లించుట................................................ యాకోబు 5:19,20
22. మరణము నుండి ఒక ఆత్మను రక్షించుట..................................... యాకోబు 5:19,20
23. పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్లించుట............................. యాకోబు 5:19,20
24. హెచ్చరించి పాపము చేయకుండా చూచుట................................... హెబ్రీ 10:26
25. విశ్వాసములో ఉన్న లోపమును తీర్చుట.................................... 1థెస్స 3:10
26. గ్రుడ్డివారికి దారి చూపుట..................................................... రోమా 2:19,20
27. తప్పు మార్గంలో పయనించే వానికి దారిచూపుట............................. అ॥కార్య 8:31
28. పూత ప్రసంగీకులను పూయవద్దని చెప్పుట................................... యెహెజ్కేలు 12:10
29. వదరబోతుల నోళ్లు మూయించుట............................................ తీతు 1:10,11
30. ఎదురాడువారిని ఖండించుట.................................................. తీతు 1:9
31. మనుష్యుల కట్టడలను గద్దించుట............................................. తీతు 1:13,14
32. హితబోధకు అనుకూలమైన సంగతులు బోధించుట............................ తీతు 2:1
33. మనస్సాక్షిచేత గద్దించబడే మాటలు వ్రాయుట............................... యోహాను 8:6-9
34. శత్రు రహస్యములను బయలుపరచి, శత్రువును నిర్వీర్యపరచుట............ 2రాజులు 6:8-13
35. విరోధులు ఎదురాడుటకును, కాదనుటకును వీలుకాని వాక్కును జ్ఞానమును కనుపరచుట................................................ లూకా 21:15
36. ధైర్యముగా పరమతండ్రి చెప్పినది చెప్పడం.................................. అ॥కార్య 23:11
37. ఎదిరించడానికి వీలుకాని వాక్కు చెప్పుట..................................... అ॥కార్య 6:10
38. ముఖాముఖిగా ఎదిరించడం..................................................... గలతీ 2:11,12
39. పరమతండ్రి యొద్దనుండి వచ్చిన దర్శనమును వివరించుట.................. అ॥కార్య 21:10,11
40. మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుమని హెచ్చరించుట..... అ॥కార్య 2:40
41. ఖండించుట, తప్పు దిద్దుట, నీతియందు శిక్షచేయుట........................ 2తిమోతి 3:17
42. విమర్శించుట..................................................................... 1కొరింథీ 14:24, (యెషయా 3:13,14, ప్రసంగి 12:14, ప్రకటన 19:11, యిర్మీయా 6:15, 1కొరింథీ 4:4, ద్వితీ 21:15, యెహెజ్కేలు 44:24, 1కొరింథీ 6:1-5)
43. శత్రువును మించిన జ్ఞానము ఋజువుపర్చుట................................ కీర్తనలు 119:98
44. బోధకులందరికంటె విశేష జ్ఞానము ఋజువుపరచుట.......................... కీర్తనలు 119:99
45. వృద్ధులను మించిన జ్ఞానము చూపించుట..................................... కీర్తనలు 119:100

- మొ॥నవి బోధలోని ముఖ్యాంశములు. బోధించువారు మెస్సీయవలె అధికారముతో బోధించాలి. మత్తయి 7:28,29. మెస్సీయవలె సత్యవంతులై యుండాలి. ఎలోహీం మార్గమును సత్యముగా బోధించాలి. ఎవనిని లక్ష్యపెట్టకూడదు. మోమాటము, ముఖస్తుతి చేయకూడదు. మత్తయి 22:16. పరమతండ్రికి తప్ప మనుష్యుల బెదిరింపులకు తల ఒగ్గకూడదు అ॥కార్య 4:18-20, ఈ లోకాధికారుల యెదుట కూడ ధైర్యముగా మాట్లాడాలి అ॥కార్య 26:28,29. అత్యవసరమైతే మరణానికి కూడా వెనుకాడకూడదు అ॥కార్య 21:13, 25:11. దేహమును చంపుతానని బెదిరించువారికొరకు అసలు భయపడాల్సిందే లేదు మత్తయి 10:28. నిజమైన సువార్త చేయడం అంటే మిలటరీలో జాయిన్ అవ్వడం లాంటిది.

## విమర్శించి బోధించేది ఎవరు?

బోధించడమంటేనే విమర్శించడం (1కొరింథీ 14:24) పరమతండ్రియైన యావె గొప్ప విమర్శకుడు. విమర్శించి బోధించేవాడు ఆయనే. ఆయన సేవకులు కూడా విమర్శించే బోధిస్తారు. విమర్శించుటవలన నిజమేదో తెలుస్తుంది. గనుక విమర్శ బోధకు అవసరం.

## యావె విమర్శకుడు:

1. *యెషయా 3:13,14* :యావె వాదించుటకు నిలువబడియున్నాడు. జనములకు **విమర్శించుటకు** లేచియున్నాడు. యావె తన జనుల పెద్దలను వారి యధిపతులను విమర్శింప వచ్చుచున్నాడు.
2. *ప్రసంగి 12:14:*గూఢమైన ప్రతి యంశమును గూర్చి యావె **విమర్శ చేయునప్పుడు** ఆయన ప్రతి క్రియను అది మంచిదే గాని చెడ్డదేగాని తీర్పులోనికి తెచ్చును
3. *ప్రకటన 19:11:* ఆయన నీతినిబట్టి **విమర్శ చేయుచూ** యుద్ధము జరిగించుచున్నాడు
4. *1కొరింథీ 4:4:* నన్ను **విమర్శించువాడు** సర్వాధికారియే
5. *యిర్మీయా 6:15:* వారు తాము హేయక్రియలు చేయుచున్నందున సిగ్గుపడవలసివచ్చెను గాని వారు ఏ మాత్రమును సిగ్గుపడరు; అవమానము నొందితిమని వారికి తోచనేలేదు గనుక పడిపోవు వారితో వారు పడిపోవుదురు. నేను వారిని **విమర్శించు కాలమున** వారు తొట్రిల్లుదురని యావె సెలవిచ్చుచున్నాడు.
6. *మత్తయి 11:22,24:* **విమర్శ** దినమందు.....

## యావె సేవకులు విమర్శకులు/తీర్పరులు:

1. ద్వితీ 21:15 వారి (లేవీయుల) నోటిమాట చేత ప్రతి వివాదమును దెబ్బ విషయమైన ప్రతి వ్యాజ్యమును విమర్శింపబడవలెను.
2. జనులు వ్యాజ్యమాడునప్పుడు నా విధులనుబట్టి వారికి తీర్పు తీర్చుటకై వారు తీర్పరులుగా (విమర్శకులుగా) నియమింపబడుదురు. యెహెజ్కేలు 44:24
3. 1కొరింథీ 14:24 అందరి బోధవలన తాను పాపినని గ్రహించి అందరి వలన విమర్శింపబడును. అప్పుడతని హృదయరహస్యములు బయలుపడును
4. పరిశుద్ధులు లోకమునకు తీర్పుతీర్చుదురు అని మీరెరుగరా? 1కొరింథీ 6:1-5

## యోహాను బోధను పరిశీలిద్దాం! (యోహాను చేసింది విమర్శబోధ కాదా?)

- నీవు నీ సోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను ఉంచుకొనుట న్యాయము కాదని యోహాను చెప్పగా.................................................................... మత్తయి 14:3
- హేరోదు తన సహోదరుడగు ఫిలిప్పు భార్యయైన హేరోదియను పెండ్లిచేసికొనినందున యోహాను-నీ సహోదరుని భార్యను చేర్చుకొనుట నీకు న్యాయముకాదని హేరోదుతో చెప్పెను..మార్కు 6:17
- అయితే చతుర్థాధిపతియైన హేరోదు చేసిన సకల దుష్కార్యముల నిమిత్తమును, అతని సోదరుని భార్యయైన హేరోదియ నిమిత్తమును, యోహాను అతని గద్దించినందుకు...................... లూకా 3:19

## నాతాను బోధను పరిశీలిద్దాం! (నాతాను చేసింది విమర్శబోధ కాదా?)

- ప్రవక్తయైన నాతాను దావీదును ఊరియా భార్య విషయంలో గద్దించిన సంగతి కూడా చదవండి 2సమూ 12వ అధ్యాయం (నాతాను చేసింది విమర్శబోధ కాదా?)

బైబిలులోని బోధకులంతా విమర్శించే బోధించారు. తప్పుడు పనులు చేసేవారు విమర్శబోధ ముందు ఆగలేరు. విమర్శబోధను తట్టుకోలేరు. అందుకే సైడ్ అయ్యిపోతారు. సాతాను సంబంధులు వాళ్ల స్థానం నిలుపుకోలేక బయటకు పోతారు. (యెషయా 14:12,14) పొరుగువారి భార్యలను చూసి సకిలించువారు (యిర్మీయా 5:8) పొరుగువారి భార్యలతో వ్యభిచరించువారు (యిర్మీయా 29:22) మందిరమునకు వచ్చు స్త్రీలతో వ్యభిచార సంబంధములు కల్గియుండువారు (1సమూ 2:22) పరమతండ్రికి అసహ్యులు

"అందుకాయన-తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసికొనువాడు తాను విడనాడిన ఆమె విషయమై వ్యభిచరించువాడగును. మరియు స్త్రీ తన పురుషుని విడనాడి మరియొకని పెండ్లిచేసికొనిన యెడల ఆమె వ్యభిచరించునదగునని వారితో చెప్పెను. మార్కు 10:11,12"

**(మెస్సీయ చెప్పిన ఈ మాటలు విమర్శించినట్లు లేవా?)**

- భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల ఎలోహీంయగు యావె సెలవిచ్చుచున్నాడు. మలాకీ 2:16, 14,15 వచనాలు కూడా చదవండి. (ఈ వాక్యం విమర్శించినట్లు లేదా?)

వ్యభిచారులు ఆయనకి సేవకులుగా ఉండకూడదు. వ్యభిచారులు ఆయన సేవకులు కారు. ముగ్గురు భార్యలను ఇద్దరు భార్యలను కలిగినవారు వాక్యప్రకారం వ్యభిచారులు గనుక సమాజంలో వారికి పదవులు గాని బలిపీఠం ఎక్కడానికి గాని అర్హతలు ఉండవు. వాక్యం తెలిసిన యాజకుడు వారిని సభ్యులుగా వచ్చి కూర్చుని వెళ్లిపోవడానికే అనుమతిస్తాడు గాని బోధకులుగా అభిషేకించడు. గనుక ఇలాంటి వ్యభిచారులు సంఘ కాపరులు ఎలా అవుతారు? అధ్యక్షపదవి ఆశించువాడు ఏకపత్నీపురుషుడై యుండాలని బైబిలు బోధిస్తుంటే (1తిమోతి 3:2) వ్యభిచారులను సేవకు ఎలా అభిషేకించాలి? వాళ్లు ఎవరికి సేవకులు? వాళ్లని యావె అంగీకరిస్తాడా? యావె వాళ్లను పిలిచాడా? రాజులను, యాజకులను కూడా వ్యభిచారులనుగా ఉండవద్దని బోధించిన యావె (ద్వితీ 17:17, లేవీ 21:7,13, సామెతలు 31:3) వ్యభిచారులను తన సేవకు పిలుచుటయా?

(బైబిలులో ఏ వ్యభిచారిని పోల్చుకుని మీరు సేవ చేస్తున్నారో చెప్పండి?) ఆయన పిలుపు లేకుండా సేవకని పరుగెట్టే దొంగబోధకులు వీరే. విశ్వాసులారా! మీ బోధకునికి ఎంతమంది భార్యలో అడిగి తెలుసుకుని అట్టి వ్యభిచార బోధకులను వదిలి సత్యమును వెంబడించండి. వ్యభిచార బోధకులు పరలోకమునకు అర్హులు కారు.

ప్రజలు చెడునుకోరుకున్నంతగా మంచిని కోరుకోరు. చూడండి ఈ ప్రజలు ఎవరిని కోరుకున్నారో? అయితే మరి శిక్ష అనుభవించవలసి వచ్చినప్పుడు తట్టుకునే శక్తి ఈ ప్రజలకు ఉన్నదా?

- మాకు బరబ్బాయే కావాలి..................................(మత్తయి 27:20)
- మాకు షేబయే కావాలి.................................... (2సమూ 20:1-2)
- మాకు ఆచారమే కావాలి................................... (మత్తయి 15:6)
- మాకు త్రాగుబోతు బోధకులే కావాలి......................(మీకా 2:11)
- మాకు మా రక్తసంబంధులే కావాలి........................ (న్యాయాధి 9:1-4)
- మాకు మా రాజే కావాలి.................................. (1సమూ 8:19,20)
- మాకు అబ్షాలోమే కావాలి................................(2సమూ 15:10)

- మాకు సంస్థే కావాలి.......................................(1రాజులు 22:6)
- మాకు ఒక దేవత (బంగారు దూడ) కావాలి................ (నిర్గమ 32:1)
- మాకు దూడయాజకులే కావాలి..............................(2దిన 11:14,15, 13:9)
- మాకు అనుకూల బోధకులే కావాలి......................... (2తిమోతి 3:4)

ప్రజలకు సత్యము కన్నా అబద్ధములను, అబద్ధికులను నమ్మటే ఇష్టం (యిర్మీయా 5:30,31) కాని అబద్ధికులు అగ్నిగుండమునకే గాని పరలోకమునకు నిర్ణయింపబడినవారు కారు.

– మరియు ప్రస్తుతము నందు సమస్త శిక్షయు దు:ఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు హెబ్రీ 12:11. అలాగే ఈ వచనాలు కూడా చదవండి ఆమోసు 5:10, మీకా 7:4, హోషేయ 14:9, 2తిమోతి 4:3, సామెతలు 9:7,

నేను వారిని విమర్శించుకాలమున వారు తొట్రిల్లుదురని యావె సెలవిచ్చుచున్నాడు యిర్మీయా 6:15

**ఆనాడు మెస్సీయ అపోస్తలుల బోధకు స్పందించిన వారిని,**
**ఇప్పుడు ఎలా స్పందిస్తున్నారో వీరిని లేఖనాల ద్వారా చూద్దాం!**

1. ఆ మాటకు ముఖము చిన్నబుచ్చుకొని దు:ఖపడుచు వెళ్లిపోయెను...............................మత్తయి 19:22
   విశ్వాసులు/బోధకులైన మీరు ఎప్పుడైనా ఇలా ముఖం చిన్నబుచ్చుకున్నారా?
2. ఆయన విషయమై అభ్యంతరపడిరి.....................................................................మత్తయి 13:26
   విశ్వాసులు/బోధకులైన మీరు ఎప్పుడైనా అభ్యంతరపడ్డారా?
3. వారాయనను అపహసించిరి............................................................................మత్తయి 9:24
   విశ్వాసులు/బోధకులైన మీరు ఎప్పుడైనా ఆయన సేవకులను అపహసించారా?
4. ఆయనను ఏలాగు సంహరింతుమా అని విరోధముగా ఆలోచన చేసిరి..........................మత్తయి 12:14
   విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా చంపాలని ఆలోచనలు చేసారా
5. ఆయనను అధికారులకు అప్పగించారు...............................................................మత్తయి 27:1
   విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా ఈ లోకాధికారులకు అప్పగించారా?
   ఆయన సేవకులనెవరినైనా పోలీస్‌స్టేషన్లకి, కోర్టులకి అప్పగించారా?(ఒక్కబోధ విషయంలోనే సుమా!)
6. ఆయన మతి చలించియున్నదని చెప్పి ఆయనను పట్టుకొనబోయిరి................................మార్కు 3:21
   విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా పిచ్చోళ్లని పేర్లు పెట్టి త్రోసివేసారా?
7. తమ్మును గూర్చియే చెప్పెనని గ్రహించి, ఆయనను పట్టుకొన సమయము చూచుచుండిరి....మత్తయి 21:45
   విశ్వాసులు/బోధకులైనమీరు ఎప్పుడైనా మీ గూర్చే ప్రసంగం చేసాడని ఆయన సేవకులనెవరినైనా పట్టుకోవాలని చూసారా?
8. వారు వెఱ్ఱికోపముతో నిండుకొని, యషువను ఏమి చేయుదుమా అని మాటలాడుకొనిరి........లూకా 6:11
   విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులపై ఎప్పుడైనా వెఱ్ఱికోపం తెచ్చుకున్నారా? ఏమి చేస్తే బాగుంటుంది అని ఆయన సేవకుల విషయంలో ఆలోచించారా?
9. ఆయనను చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెతుకుచుండిరి............మత్తయి 26:21
   విశ్వాసులు/బోధకులైన మీరు ఏ సేవకుడినైనా చంపాలని గాని, చంపేస్తే మంచిది అని గాని ఆలోచించారా? పరమతండ్రి సేవకులపై అబద్ధసాక్ష్యములు ఎప్పుడైనా చెప్పారా?
10. ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో పడిపోయారు.................................మత్తయి 22:45,46
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులైన వారు వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో పడిపోయారా?
11. వారాయనను పట్టి ఈడ్చుకొనిపోయి...........................................................................లూకా 22:54
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకుల నెవరినైన కొట్టడం, మొ॥నవి చేసారా?
12. ఆయన మీద రువ్వుటకు రాళ్లు ఎత్తిరి ...........................................................యోహాను 8:59
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులపై చేతులెత్తి కొట్టబోయారా?
13. వాడు దయ్యము పట్టినవాడు వెఱ్ఱివాడు వాని మాట ఎందుకు వినుచున్నారనిరి.............యోహాను 10:20
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా ఇలా సాతానుగాడని అన్నారా?
14. ఆయన మీద నిండా పగపట్టి ఆయనమీద నేరము మోపవలెనని.........................................లూకా 11:54
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులెవరిమీదనైనా నిండా పగపట్టారా?
15. వారొకే పట్టుగా కేకలు వేసి వీనిని మ్రానుకేయమని అడిగిరి.........................................లూకా 23:23
    విశ్వాసులు/బోధకులైన మీరు దొమ్మీగా ఆయన సేవకులెవరిమీదకైననూ వెళ్లారా?
16. యూదులు అతనిని చంపనాలోచింపగా.......................................................అ॥కార్య 9:23,29
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా చంపాలనే ఆలోచన చేసారా?
17. మత్సరముతో నిండుకొని దూషించుచూ, సౌలు చెప్పినవాటికి అడ్డము చెప్పిరి................అ॥కార్య 13:45
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా దూషించుచూ కౌంటర్ వాక్యములు తీస్తున్నారా?
18. సౌలునకును-బర్నబాకును హింస కలుగజేసి వారిని తమ ప్రాంతములనుండి వెళ్లగొట్టిరి....అ॥కార్య 13:50
    విశ్వాసులు/బోధకులైన మీరు భక్తి మర్యాదలు గల స్త్రీలను ఎవరినైనా పురికొల్పి హింస కలుగజేసారా?
19. యూదులు అన్యజనులను పురికొల్పి వారి మనస్సులలో సహోదరులమీద పగపుట్టించిరి.....అ॥కార్య 14:2
    విశ్వాసులు/బోధకులైన మీరు అల్లరి జనాంగమును పరమతండ్రి సేవకులపై పురికొల్పారా?
20. అన్యజనులను యూదులును తమ అధికారులతో కలిసి వారిమీద పడి వారిని అవమానపరచి రాళ్లు రువ్వి చంపవలెనని యుండిరి...........................................................................అ॥కార్య 14:6
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకుల విషయములో ఇలాంటి కుట్ర ఆలోచనలు ఏమైనా చేసారా? అధికారులకు లంచాలు యిచ్చి ఇలాంటి దుర్మార్గపు పనులు ఏమైనా చేసారా?
21. యూదులు వచ్చి జనసమూహములను తమ పక్షముగా చేసికొని సౌలుమీద రాళ్లు రువ్వి....అ॥కార్య 14:19
    విశ్వాసులు/బోధకులైన మీరు మాబ్ మనుష్యులతో కలిసి ఆయన సేవకులకు హాని తలపెట్టారా?
22. ఆమె యజమానుల తమ లాభసాధనము పోయెనని చూచి, సౌలును సీలను పట్టుకొని గ్రామపు చావిడిలోనికి అధికారులయొద్దకు ఈడ్చుకొని పోయిరి....................................................అ॥కార్య 16:19
    విశ్వాసులు/బోధకులైన మీరు మీ సంఘానికి గాకి మీ మిషనుకు గాని మీకు గాని లాభసాధనము పోతుందని ఆయన సేవకులను బాధలకు గురి చేసారా?
23. అయితే యూదులు మత్సరపడి పని పాటు లేక తిరుగు కొందరు దుష్టులను వెంటపెట్టుకొని గుంపులు కూర్చి పట్టణమెల్ల అల్లరిచేయుచు యాసోను ఇంటిమీద పడి..................................అ॥కార్య 17:5
    విశ్వాసులు/బోధకులైన మీరు ఇలాంటి గ్యాంగులతో కలిసి ఆయన సేవకులను అల్లరి చేసారా?
24. సౌలు ఎలోహీం వాక్యమును ప్రకటించుచున్నాడని తెలిసికొని అక్కడికిని వచ్చి జనసమూహములను రేపి కలవలపరచిరి...................................................................................అ॥కార్య 17:3
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకుల మీటింగులయొద్దకు వెళ్లి అల్లరి చేస్తున్నారా? ఈ రిఫరెన్సులు కూడా చదవండి అ॥కార్య 17:18-19,32,33,18:5-7,12,13, 19:26-40, 21:27-36
25. ఇటువంటివాడు బ్రతుకతగదు, వానిని చంపివేయుడని కేకలు వేసిరి..............................అ॥కార్య 22:22
    విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా వీళ్లు చస్తే బాగుండునని గాని ఎవరైనా వీళ్లని చంపేస్తే బాగుండునని గాని అనుకున్నారా?

అందుకే సువార్త సేవకు వచ్చువాడెవడైనా **"తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే"** (లూకా 14:26) వాడు ఆయన శిష్యుడు కానేరడు. మెస్సీయ సేవకులు మెస్సీయవలెనే బోధిస్తారు, మెస్సీయవలెనే జీవిస్తారు. అవసరమైతే మెస్సీయవలెనే చస్తారు. మెస్సీయవలెనే బోధిస్తే, మెస్సీయకు వచ్చిన శోధనలే మీకు వస్తాయి. అపోస్తలుడైన సౌలు మెస్సీయవలెనే బోధించాడు, మెస్సీయవలెనే మరణించాడు. మెస్సీయనుపోలి జీవించాలనుకున్న ఏ సేవకుడైనా మెస్సీయవలెనే మరణిస్తాడు. గనుక మరణమనేది మెస్సీయ సేవకునికి ఏమీ కాదు.

# పరమతండ్రి ప్రవక్తలతో పరిహాసమా?

– పరమతండ్రికి అనేకమంది దూతలు, సేవకులు, యాజకులు ఉన్నాగాని **"ప్రవక్తలు"** అంటే ఒక ప్రత్యేకమైన స్థానం కలిగినవారు. ప్రవక్తలు అంటే డైరెక్టుగా పరమతండ్రి నుండి వర్తమానం తీసుకొచ్చి ప్రజలకుగాని, వ్యక్తులకు గాని, రాజులకు గాని, అధికారులకు గాని అందించేవారు. అలాంటి ప్రవక్తలను సహితం అపహాస్యం చేయడం, గేలీగా మాట్లాడటం, వారిపై రౌద్రం చూపడం, వారిని కొట్టడం లేక తిట్టడం, ఆఖరికి చంపడానికి చూడడం మొ॥నవి చేసారు. కొంతమంది ప్రవక్తలు సహించుకున్నా, కొంతమంది ప్రవక్తలు ప్రాణానికి జడిసి పారిపోయినా, కొంతమంది ప్రవక్తలు మాత్రం చెప్పవలసిన విషయాలు చెప్పి బాధలు అనుభవించారు. కాని కొందరైతే ఎటాక్ ఇచ్చిన వారికి తిరిగి ఎటాక్ యిచ్చి జయశాలులుగా నిలబడ్డారు. పరమతండ్రి పవర్/శక్తి ఏమిటో నిరూపించారు. అలాంటి కోవకు చెందిన కొంతమంది ప్రవక్తలను చూద్దామా!

–మీకాయా అను ఒక ప్రవక్త ఉన్నాడు. అతడు చాలా మంచి ప్రవక్త. యావె ప్రవక్త. అయితే యెహోషాపాతు అనే రాజుకి ఎప్పుడూ వ్యతిరేకంగా వర్తమానం అందించేవాడేగాని మేలుకరమైన వర్తమానం చెప్పలేదు. ఎందుకంటే ఈ రాజు యూదారాజేగాని, వీడి క్రియలు మంచివి కావు. వీడికి గర్వం, అహంకారం తప్ప పరమతండ్రి చిత్తం ఎరుగని మూర్ఖుడు. అందుకే మీకాయ ప్రవక్త ఇతనికి ఎప్పుడూ మేలుకరమైన వర్తమానం చెప్పలేదు. అదే ఈ రాజుకి బాధకరంగా ఉండేది. చదవండి 1రాజులు 22వ అధ్యాయం.పరమతండ్రి చూపించిన దర్శనం ప్రకారం ఆ మాట చెప్పగానే అబద్ధబోధకులలో ఆరితేరిన వ్యక్తి ఒకడు వచ్చి మీకాయాను చెంపమీద కొడతాడు (1రాజులు 22:24) మీకాయ అంటే ఒకప్రక్క యెహోషాపాతుకి భయం ఉంది: కాని వాడి మూర్ఖత్వాన్ని మార్చుకోలేక యుద్ధంలో మారువేషం వేసుకుని వెళ్లి చావు కొనితెచ్చుకున్నాడు. పరమతండ్రి ప్రవక్తలతో పరిహాసమాడితే/ఆటలాడితే ఇలాగే ఉంటుంది. – బైబిలులో ఇంకొక ప్రవక్త ఉన్నాడు. యావె ఆత్మప్రేరేపణతో వచ్చి వర్తమానం చెప్తుంటే: నోరుమూసుకో, నేను నిన్ను చంపనేల? అని తన ఆలోచనను అంగీకరించడు అమజ్యా. సరేలే నీ గర్వం ఇలావుంది గనుక ఎలోహీం నిన్ను నాశనం చేస్తాడని నాకు తెలుసు అనుకొని నోరుమూసుకున్నాడు. గర్వంతో నాశనం అయ్యాడు. 2దిన 25:16-20 – ప్రవక్తల మాట వినక నాశనమైన వారిని గూర్చి చదవండి. 2దిన 24:18-22, జెకర్యా ప్రవక్తను చంపితే యావె దీనిని దృష్టించి విచారణలోనికి తెచ్చును గాకని చెప్పి చనిపోయాడు.

– మనష్షే అనే రాజుకి పరమతండ్రి ఎన్ని వర్తమానములు పంపినా వినలేదు. ఆఖరికి ఘోరమైన కఠినమైన శిక్ష పంపించాడు. 2దిన 33:1,2, 10-13. అతని కుమారుడు కూడా తండ్రివలె గుణపడక చంపబడ్డాడు 2దిన 33:21-25

– నేను నీమీదికి రావడంలేదు అనవసరంగా నీవు నామీదికి రావద్దు. వస్తే చావు తప్పదు అని హెచ్చరించినా ఓ భక్తుడికి బుద్ధిలేక కావాలని వెళ్లి చావు కొనితెచ్చుకున్నాడు 2దిన 35:20-24

–సిద్కియా అనే ఈ రాజు మరీ మూర్ఖుడు. ధనము, అహంకారము, అధికారము పరమతండ్రినే కానరాని స్తితికి తెచ్చేసిందా? అని అనిపిస్తుంది. చాలాసార్లు వర్తమానం పంపించాడు పరమతండ్రి. కాని పరమతండ్రి సేవకులను వీడు చాలా ఎగతాళి, అపహాస్యం చేసాడు. పరమతండ్రి వాక్యాన్ని తృణీకరించి, ప్రవక్తలను హింసించాడు. నివారింపశక్యముకాని కోపము పరమతండ్రికి రప్పించాడు. తుదుపునాశనం అయ్యాడు. 2దిన 36:11-21

- ఒక ప్రవక్త వర్తమానం చెప్తుంటే ఆసా అనే రాజు బందీగృహంలో వేయించాడు. పాదములో జబ్బు పుట్టి పరమతండ్రిని వదిలి వైద్యులను పట్టుకొని నాశనం అయ్యి చచ్చాడు 2దిన 16:7-14
- ఏలీయా ప్రవక్తను ఎదిరించి 50మంది ఎలా నాశనం అయ్యారో మీకు తెలుసు గదా!
- ఎలీషా ప్రవక్తను ఎగతాళి చేసి, బాలురు ఏమి అయ్యారో మీకు తెలియదా?
- అపోస్తలుడైన సౌలును ఎదిరించి ఎలుమ ఏమయ్యాడో అదీ తెలుసుగదా!
- పరమతండ్రి ప్రవక్తల జోలికి వెళ్లకండి. నాశనమైపోతారు. ధనగర్వం, లేక చదువుగర్వం, అందం అనే గర్వం గాని మరే గర్వం అయినా పరమతండ్రి ముందు పనికిరావు.

ధనము నాది, బలము నాది అని పరమతండ్రి కీర్తనల గ్రంథంలో చెప్తున్నాడు.

దేనినిబట్టి మీరు గర్వపడుతున్నారు? మీ వస్తు, వాహనములను మొత్తుతున్నా, మీ పిల్లలను ఆసుపత్రిపాలు చేస్తున్నా, మీ ధనమును కొల్లగొట్టేస్తున్నా, మీ అందాన్ని పాడుచేస్తున్నా దేనికి మీరు యావెకు విధేయులు కావడంలేదు? ఎందుకు మీరు ఆయన ప్రవక్తలను ఎదిరిస్తున్నారు? ఎందరో సొమ్ములు అక్రమంగా దోచుకుని, ఎందరినో బాధలకు గురిచేసి, మన సుఖం, మన సంతోషమే చూసుకుంటూ, మనమేమి చేస్తున్నా పరమతండ్రి మనకి తోడుగానే ఉన్నాడనుకొనుట మీ బుద్ధిహీనతకు సాదృశ్యం.ఈ వాక్యం చదవండి: **"దుష్క్రియకు తగిన శిక్ష శీఘ్రముగా కలుగకపోవుట చూచి మనుష్యులు భయము విడిచి హృదయపూర్వకముగా దుష్క్రియలు చేయుదురు."** ప్రసంగి 8:11, ద్వితీ 29:19,20. ఎన్ని తప్పుడు పనులు చేస్తున్నా శిక్ష పంపించడం లేదు గనుక ఆయన నీకు తోడుగా ఉన్నాడని భ్రమపడుతున్నావేమో, ఈ వాక్యం కూడా చదువు: కీర్తనలు 50:21., పరమతండ్రి యొక్క ఉగ్రత పెల్లున దిగిపోతాది, క్షణంలో, కనురెప్పపాటులో, ఒక్కదినమందే, ఒక్క గడియయందే నాశనం సంక్రమించగలదు జాగ్రత్త. యెషయా 47:7-13

కుప్పనూర్చుకుపోతున్నవాడు పరగ ఏరుకునే వాడ్ని బెదిరిస్తున్నట్లు, గెహాజీ ఆత్మకలిగిన వాడవైన నీవు పిల్లలకు అని అడుక్కుని నీ పిల్లలకు దాచుకుని, మినిస్ట్రీకి అని అడుక్కుని నీ సుఖసౌఖ్యాలకు వాడుకుని, పేద పాస్టర్లకు అని అడుక్కుని నీవు పొలాలు కొనుక్కుని, విధవరాండ్రకు అని అడుక్కుని వీధికొక వేశ్యకు యిచ్చుకుంటూ, కాలేజీలకోసం, స్కూళ్లకోసం, అనాథలకోసం అని అడుక్కుని హంగు ఆర్భాటం గల ఇళ్లు కట్టుకొని, పరమతండ్రి ప్రవక్తలను/సేవకులను బెదిరించడానికి నీవు ఎవడవు? నీ బ్రతుకేమిటో ఒక్కసారి పరిశీలించుకో. ఎంతమంది నిన్ను/మిమ్ములను మోసగాళ్లని అంటున్నారో? వారికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారో మీరే స్వపరీక్ష చేసుకోండి. తప్పుదిద్దడం, ఖండించడం, బుద్ధిచెప్పడం అనునది పరమతండ్రి తన ప్రవక్తలకు యిచ్చినపని. దానిని కాదనే హక్కు మీకు లేదు. మాటాడితే నాకు ఎస్.పి తెలుసు, డి.ఎస్.పి తెలుసు (యషువ మెస్సీయ తెలియదన్నమాట!) అని అంటున్నావంటే, నీవు పరమతండ్రి మీద ఆనుకొనలేదనే గదా! అర్ధమవుతుంది. నీవు ఎవరి సేవకుడవు? ఎస్.పి సేవకుడవా? డి.ఎస్.పి సేవకుడవా? దైవసేవకుడ్ని అని చెప్పుకునేది వేషమా? కనీసం ఏదైనా సమస్య వస్తే పరమతండ్రితో సంప్రదించుచున్నావా? మోసం చేసి తెచ్చుకుంటున్నప్పుడు, నీ మనస్సాక్షి నీవు చేసేది/చేసింది తప్పు అని చెప్పడం లేదా? మనస్సాక్షిని కూడా చంపేసుకుని బ్రతుకుతున్నారా? మీరు ఎవరిని బెదిరిస్తారు? మీకు ఎవరు బెదురుతారు? ఎందుకు బెదరాలి? పరమతండ్రి సేవకులు, పరమతండ్రి నిజమైన సేవకులు ఎవరూ మీకు బెదరరు. బెదిరించడం సాతాను లక్షణం. అ॥కార్య 4:17,29

పరమతండ్రియైన యావె యూదా గోత్రపు సింహం. ప్రవక్తలు ఆయన పిల్లలు. సింహపు పిల్లలైన ప్రవక్తలు ఆకలిగొని ఆయనచేతినుండి ఆహారం తీసుకుంటాయి. కీర్తనలు 104:21. సింహాలు ఎవరికీ భయపడవు. సామెతలు 30:30,31 ప్రవక్తలు సింహాలు. పరమతండ్రి సేవకులతో/ప్రవక్తలతో ఆటలు ఆడవద్దు. వాళ్ల కుటుంబాల జోలికిగాని, వాళ్ల జోలికి గాని వెళ్లి శిక్ష కొనితెచ్చుకోకండి.

ప్రవక్తల మాటలు ఎలా ఉంటాయో చూస్తారా?

1. అగ్నితో కాల్చినట్లు ఉంటాయి........................................ యిర్మీయా 5-14, 23-29
2. సహింపజాలనట్లు ఉంటాయి..........................................ఆమోసు 7:11
3. విననొల్లనివాటిగాను, బాధకలిగించేవిగాను ఉంటాయి............... యిర్మీయా 18:18
4. కఠినమైన మాటలుగా ఉంటాయి...................................... 1రాజులు 14:6
5. బండను బద్దలుచేయు సుత్తి వంటివిగా ఉంటాయి................... యిర్మీయా 23:29
6. తిరుగుబాటుదారులకు యావె మాటలు అడ్డంగా ఉంటాయి......... హోషేయ 14:9
7. విమర్శలా ఉంటాయి....................................................యిర్మీయా 6:15, 1కొరింథీ 14:24
8. హృదయంలో మంట పుట్టించేవిలా ఉంటాయి.........................లూకా 24:32
9. కఠినమైనవి గనుక వినలేనివిగా ఉంటాయి...........................యోహాను 6:60
10. బిగగొట్టబడిన మేకుల్లా ఉంటాయి...................................ప్రసంగి 12:11
11. గండ్రగొడ్డలి దెబ్బలా ఉంటాయి......................................యిర్మీయా 51:20-23
12. అధికారంతో నిండిఉండే మాటలుగా ఉంటాయి..................... మత్తయి 7:29
13. ధైర్యముతో నిండి ఉంటాయి..........................................అ॥కార్య 4:13, 26:26
14. దృఢముగా ఉంటాయి.....................................................అ॥కార్య 18:5
15. సింహగర్జనలా ఉంటాయి.................................................ఆమోసు 3:8
16. వధించి బద్దలుగొట్టేలా ఉంటాయి...................................... హోషేయ 6:5
17. నిందించినట్లుగా ఉంటాయి............................................ లూకా 11:45
18. హృదయం నొచ్చుకునేలా ఉంటాయి...................................... అ॥కార్య 2:37
19. హృదయాన్ని నరికినట్లుగా ఉంటాయి.................................. అ॥కార్య 5:33
20. మనస్సాక్షిచేత గద్దించబడేలా ఉంటాయి...............................యోహాను 8:9
21. కత్తిపోటువంటివిగా ఉంటాయి...........................................న్యాయాధి 3:20,21

# యాజకులు సైన్యములకు అధిపతియగు యావె దూతలు (2)

**యాజకులు సైన్యములకు అధిపతియగు "యావె" దూతలు గనుక జనులు వారి నోట ధర్మశాస్త్ర విధులను నేర్చుకొందురు, వారు జ్ఞానమునుబట్టి బోధింపవలెను** (మలాకీ 2:7) అని పరమతండ్రియైన **యావె** ప్రవక్తయైన మలాకీ ద్వారా సెలవిచ్చుచున్నాడు. అహరోను సంతతి వారు మాత్రమే **"యావె"**కు యాజకత్వం చేయాలని, మందిరమునకు సంబంధించిన సేవ విషయములోనేమి, బలులు నైవేద్యముల విషయములలోనేమి, పండుగలను వాటి వాటి కాలములలో జరిగించుటలోనేమి పూర్తి బాధ్యత యాజకులదేనని **"యావె"** మోషే ద్వారా తెలియజేయడం జరిగింది. యాజకత్వంలోని దోషాలకు యాజకులే ఉత్తరవాదులని, అన్యుడు అనగా ఇశ్రాయేలీయులలో లేవీ గోత్రికులు మినహా మిగిలిన వారెవ్వరూ పరిశుద్ధ స్థలమునకు సమీపించిన అతడు ఖచ్చితంగా మరణశిక్ష నొందుతాడని హెచ్చరించడం జరిగింది. (సంఖ్యా 18వ అధ్యాయం)

- ఒకసారి బేత్షెమెషువారు యావె మందిరమును తెరచి చూడగా వారందరిని ఎలోహీం హతం చేయుట జరిగింది (1సమూ 6:19).
- ఎద్దులబండినుండి జారిపడబోవుచున్న మందసమును యాజకులు, లేవీయులు తప్ప ఇతరులెవరూ ముట్టుకోకూడని మందసమును ఉజ్జా ముట్టుకున్నందుకు స్పాట్‌లో అతడు ప్రాణాలు కోల్పోవడం జరిగింది
- అంతేగాకుండా తాను రాజును కాబట్టి ఏదైనా చేసేయవచ్చు అని గర్వంతో యావె మందిరంలో ప్రవేశించి యాజకులు తప్ప ఇతరులెవరూ ధూపం వేయకూడదు అన్న నిబంధన తెలిసికూడ ధూపం వేయడానికి ప్రయత్నించిన ఉజ్జియాకు అదే క్షణంలో కుష్ఠరోగము రాగా అతడు మందిరం నుండి బయటకు వెళ్లగొట్టబడ్డాడు. తన మరణదినము వరకు కుష్ఠరోగముతో ఉన్నాడు.

పై మూడు సంఘటనలనుబట్టి చూస్తే యాజకత్వం అంటే స్వల్ప విషయం కాదని అర్థమవుచున్నది. యాజకత్వం చేయడానికి ఇశ్రాయేలు పన్నెండు గోత్రాలలో లేవీ గోత్రికులలో అహరోనును, అతని సంతతివారిని పరమతండ్రి ఎలా ఎన్నుకున్నాడో అదే విధముగా అన్యజనులలోనుండి కూడ తనకు సేవ చేయడానికి కొంతమందిని ప్రత్యేకపరచుకొని వారి ద్వారా **"సువార్త పరిచర్య"** అనే యాజకత్వాన్ని జరిగింపజేస్తున్నాడు పరమతండ్రియైన **"యావె"**!! ఇశ్రాయేలీయులలో అందరూ యాజకత్వానికి ఎలా పనికిరారో, అన్యజనులందరూ కూడా ఆయన సువార్త పరిచర్యకు పనికిరారు. ఆ విషయం తెలిసికోకుండా ప్రతీవాడు పరమతండ్రియైన **యావె** సేవకు బయలుదేరుతున్నారు.

ప్రియ సహోదరులారా! మనం ఆయన సేవ చేస్తామంటూ బయలుదేరడంకాదు ఆయన మనలను తన సేవకు ఎంపిక చేసుకున్నాడా? లేదా? అన్న విషయం చూసుకోవాలి. ఈ రోజు ప్రభుత్వాలు కూడా ప్రజలకు సేవ చేయడానికి ఆయా రంగాల్లో ఆయా మనుష్యులను ఎలా ఎంపిక చేస్తున్నాయో అదే విధంగా పరమతండ్రికూడా తన సేవకు కొంతమందిని ఎంపిక చేసుకుంటాడు/చేసుకుంటున్నాడు. ప్రభుత్వాలు ఏ విధంగా అయితే తమ ఉద్యోగుల పోషణ, వారి రక్షణ బాధ్యత చూస్తుందో అంతకన్నా మిన్నగా సర్వశక్తిమంతుడైన **యావె** తన సేవకుల సంరక్షణ తానే స్వయంగా పర్యవేక్షిస్తుంటాడు. వారిని తన యొక్క ఆత్మతో నడిపించుచూ సకల విధములైన ఆపదలనుండి వారిని కాపాడుతుంటాడు. ఏ మనుష్యునివలనయైనను తన సేవకులకు హాని చేయనీయడు. **నేను అభిషేకించిన వారిని ముట్టవలదనియు నా ప్రవక్తలకు కీడు చేయవద్దనియు సెలవిచ్చి ఆయన ఎవరినైనను వారికి హింస చేయనియ్యలేదు. వారినిమిత్తం రాజులను గద్దించెను.** (1దిన 16:21,22). పరమతండ్రి తన సేవకులను ఎప్పుడూ అంటిపెట్టుకునే ఉండడు. వారికి ఏది ఎప్పుడు అవసరమో అది అనుగ్రహిస్తూవుంటాడు. వారిని తానే కోట, ఆశ్రయం, రక్షణ, బలము. ప్రవక్తయైన ఏలీయా 400మంది బయలు ప్రవక్తలను ఖడ్గముచేత చంపించిన సంగతి ఆహాబుద్వారా యెజెబేలునకు తెలియబడినప్పుడు యెజెబేలు ఏలియాను చంపించడానికి ప్లాన్ చేసింది. ఆ సంగతి తెలుసుకున్న ఏలీయా అరణ్యములోనికి పారిపోయి నా ప్రాణము తీసుకో తండ్రి అని యావెను వేడుకుంటాడు. కాని పరమతండ్రి తన దూత ద్వారా ఏలీయాకు ఆహారం పంపించాడు. **"నన్ను చంపేయ్"** అని వేడుకున్న ఏలీయాకు భోజనం పెట్టి బలపరుస్తాడు పరమతండ్రి. ఆ భోజనము బలముచేత 40 రోజులు ఏకబిగిన ప్రయాణం చేసి ఎలోహీం పర్వతం అనబడిన **"హోరేబు"**కు చేరుకుంటాడు. చూసారా! ఎంత అద్భుతంగా ఏలీయాను నడిపించాడో!! ఆ కాలములో బయలు మ్రొక్కకుండా **"యావె"**ను ఆరాధించువారు ఏడువేలమంది ఉన్నాసరే వారిలో ఎవరిని పరమతండ్రి పిలువకుండా నేను ఇంక ఏమీ చేయలేను మొర్రో అని మొత్తుకుంటున్న ఏలీయానే ఆయన ఎందుకు బలపరిచి క్షామకాలంలో కూడా భోజనమునకు లోటులేకుండా అన్ని ఏర్పాట్లు చేసి ఆహాబువలనగాని, యెజెబేలు వలనగాని ఎటువంటి కీడు కలుగకుండా కాపాడవలసివచ్చింది? ఎందుకంటే ఏలీయాను పరమతండ్రి ఏర్పరచుకున్నాడు కాబట్టి!!

అదేవిధంగా నీనెవె పట్టణానికి వెళ్లి దానికి శిక్ష కలుగుతుందని ప్రకటించమని సర్వశక్తుడైన **"యావె"** యోనాను పంపితే యోనా నీనెవె ప్రజలకు భయపడి తర్షీషుకు పోవు ఓడ ఎక్కి శుభ్రంగా గుర్రు పెట్టి నిద్రపోతున్నాడు. అటువంటి మాటవినని యోనాకు బదులు వేరొకరిని పంపించవచ్చుగదా! కాని పరమతండ్రి ఆ పని చేయకుండా యోనాను మాత్రమే అక్కడ పంపనుద్దేశించినవాడై అతని నిమిత్తం సముద్రములో పెద్ద తుఫానును రప్పించాడు. అతనిని సముద్రంలోకి విసిరివేయించాడు. యోనా సముద్రములో మునిగి చనిపోకుండా అతనిని మ్రింగడానికి, తిరిగి నీనెవె ఒడ్డున కక్కడానికి ఒక తిమింగలాన్ని ఎరేంజ్ చేసాడు. మూడు రాత్రింబగళ్లు తిమింగలం కడుపులో యోనాను కాపాడాడు. ఎందుకు ఇన్ని ఏర్పాట్లు? ఎందుకింత శ్రద్ధ?? అని ఆలోచిస్తే యోనా పరమతండ్రిచేత ఎన్నుకోబడినవాడు, పరమతండ్రిచేత పంపబడినవాడు కాబట్టి!!

రాజైన సిద్కియా కాలంలో ఇశ్రాయేలీయులు పరమతండ్రియైన **"యావె"**ను విసర్జించి పాపము చేయగా ఎలోహీం ప్రవక్తయైన యిర్మీయాను పంపి తన ప్రజలను బబులోను రాజు చేతికి అప్పగించబోవుచున్నాడని ప్రకటింపమని పంపగా వారు యిర్మీయా మాట లక్ష్యపెట్టక, అతనిపై నిందలు మోపి కొట్టి చెరసాలలో వేస్తారు. అయితే పరమతండ్రి యిర్మీయాను కాపాడి చెరసాలలోనుండి విడిపించి బందీగృహశాలలో ఉండునట్లు, అతనికి రోజుకు ఒక రొట్టె ఇచ్చులాగున రాజును ప్రేరేపిస్తాడు. అయితే మరల యిర్మీయా ఆత్మ చేత ప్రేరేపింపబడినవాడై, యావె పట్టణమును నాశనం చేయనున్నాడని, ఎవరైతే బబులోనుకు వెళ్తారో వారు మాత్రమే ప్రాణాలతో ఉంటారని ప్రకటింపగా కొంతమంది దుర్మార్గులైన యూదులు రాజుదగ్గర యిర్మీయాపై లేనిపోనివి కల్పించి చెప్పి రాజు అనుమతి తీసుకొని యిర్మీయాను తాళ్లతో కట్టి బురదతో నిండిన గోతిలోకి దింపేస్తారు. అక్కడ యిర్మీయా తిండి తిప్పలు లేకుండా మరణించాలని ఆ దుర్మార్గుల ఉద్దేశ్యం. కాని పరమతండ్రి కృపజూపి ఒక షండుడు ద్వారా యిర్మీయాను రక్షిస్తాడు. ఇలా ఎప్పటికప్పుడు యిర్మీయాను నాశనం చేయాలని తమ మేలుకోరి ప్రవచించిన యిర్మీయాను చంపాలని రాజు, యూదులు ప్రయత్నించినా ఒక షండుడు ద్వారా, రాజదేహసంరక్షకుల అధిపతియైన నెబూజరదాను ద్వారా యిర్మీయాను పరమతండ్రి కాపాడాడు. బందీగృహములోనుండి విడిపించి ప్రజలమధ్య నివసింపజేశాడు. అంతకు ముందు యిర్మీయాను, అతని లేఖికుడైన బారూకును పట్టుకోవాలని ప్రయత్నించిన రాజైన యెహోయాకీము చేతిలో పడకుండ యిర్మీయాను, బారూకును పరమతండ్రి స్వయంగా తానే దాచాడు! (యిర్మీయా 36:26). ఈ విధంగా పరమతండ్రి తన్ను ఏర్పరచుకొనినవారిని అనేక విధాలుగా కాపాడుతాడు. మరి పరమతండ్రి నన్ను పిలిచాడు, నన్ను పిలిచాడు అని ఆయన పిలవకపోయినా ఆయన సేవకు వచ్చేసిన/వచ్చేస్తున్న వారు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకుంటే మంచిది. ఒకసారి ఒక క్రైస్తవబోధకుడు పరమతండ్రి నన్ను పిలిచాడు అని గట్టిగా ప్రసంగం చేసేస్తున్నాడు. అంతా అయిపోయాక ఆయనను నేను కలిసి అయ్యా! పరమతండ్రి మిమ్ములను పిలిచాడంటున్నారు. ఏ విధంగా మిమ్మును ఆయన సేవకు పిలిచాడు? అని అడిగాను. ఏ విధంగా అంటే? అని ప్రశ్నించాడు. అప్పుడు నేను పరమతండ్రి తన సేవకులను పిలిచే పద్ధతులు ఉన్నాయి. బాలుడైన సమూయేలును పిలిచాడు అదీ కూడా పిలిచింది ఎవరో తెలియనంత చాలా చిన్న వయసులో! న్యాయాధిపతులుగా ఉండడానికి గిద్యోనును సూచనలు చూపించుట ద్వారా ఏర్పరచుకున్నాడు. పుట్టకమునుపే సంసోను తల్లిదండ్రులకు చెప్పి సంసోనును ఏర్పరచుకున్నాడు. ఇశ్రాయేలీయులమీద రాజులుగా ఉండడానికి సమూయేలు ద్వారా సౌలును, అతని తర్వాత యెష్షయి యొక్క కనిష్ఠకుమారుడైన దావీదును అభిషేకింపజేసాడు. అదే విధంగా యోహాను గురించి జెకర్యాకు ముందుగా తెలియజేసాడు. యషువ మెస్సీయ లోకానికి ముందుగానే గబ్రియేలు ద్వారా యోసేపు, మరియమ్మలకు తెలియజేసాడు. ఇక పన్నెండు మంది శిష్యులను తానే డైరెక్టుగా ఎంపిక చేసుకున్నాడు. ఆ తర్వాత సౌలును దమస్కురోడ్డులో పడగొట్టి మరీ అతనికి తనను గురించిన జ్ఞానమును అనుగ్రహించి సౌలు ద్వారా విస్తారమైన సేవ జరిగించాడు. ఇంకా స్వప్నముల ద్వారా, దర్శనముల ద్వారా పిలుచుకుంటాడు. ఇన్ని విధాలలో మిమ్ములను పిలిచిన విధమేది అని అడిగితే నోరెళ్లబెట్టాడు.

పోనీ పరమతండ్రి పిలిచాడు అని చెప్పుకునే ఈ క్రైస్తవ బోధకులు చేసే పని ఏమిటి? అని చూస్తే దారుణమైన సంగతి నాకు బయలుపరచబడింది. పరమతండ్రి యాజకులు జనులకు ధర్మశాస్త్ర సంబంధమైన విధులు, కట్టడలు బోధించాలని మలాకీ ద్వారా సెలవిస్తుంటే నేటి బోధకులు మాత్రం **"ధర్మశాస్త్రం కొట్టివేయబడింది "**అని పరమతండ్రికి పూర్తి వ్యతిరేకమైన బోధలు చేస్తున్నారు. అదేమిటంటే అపోస్తలుడైన సౌలు చెప్పాడు కదా! అని సౌలుగారి మీదకు తప్పును నెట్టేస్తున్నారు. ఇశ్రాయేలీయుల పాపక్షమాపణ నిమిత్తం గొర్రెలయొక్కయు, కోడెలయొక్కయు రక్తము చిందించబడాలి అన్నది పరమతండ్రి మోషే ద్వారా చేసిన నిబంధన. అయితే పరమతండ్రి సర్వలోక పాపపరిహారం నిమిత్తం తానే స్వయంగా మ్రానుమీద బలి అయ్యి తన రక్తం ద్వారా సర్వమానవాళితో నిబంధన చేశాడు. ఇది క్రొత్తనిబంధన. ఈ విషయం ఆత్మీయ గ్రుడ్డితనముతో ఉన్న యూదులకు అర్థంకాక ఇంకా మోషే నిబంధన క్రిందనే ఉన్నారు అది ఇప్పుడు పనికిరాదు. ఆ నిబంధన కొట్టివేయబడింది. ఇప్పుడు ఇశ్రాయేలీయులైనా, అన్యులైనా యషువ మెస్సీయ రక్తం ద్వారా పాపక్షమాపణ పొందాలి అని సౌలు ప్రకటిస్తుంటే మొత్తం ధర్మశాస్త్రాన్నే కొట్టివేసాడని బోధించడం ఎంత తప్పు? క్రొత్తనిబంధన నిరాకరించిన పాపానికి యావత్తు ఇశ్రాయేలు జాతి నానాబాధలు పడ్డారు. క్రూరముగా హింసించబడ్డారు. ప్రపంచమంతా చెల్లాచెదురైపోయారు. వీరు ధర్మశాస్త్రాన్ని తోసివేసిన పాపానికి అన్యజనులు కూడా అనేకమైన బాధలకు, శ్రమలకు గురవుతున్నారు/గురవుతూనే ఉంటారు. ఈనాడు మానవజాతి ఎదుర్కొంటున్న కరువుకాటకాలు, భూకంపాలు, తుఫానులు, సునామీలు వంటి ప్రకృతి వైపరీత్యాలకు మూలం ఏమిటో తెలుసా? పరమతండ్రి తన స్వహస్తాలతో రాసిన పది ఆజ్ఞలతో కూడిన ధర్మశాస్త్రాన్ని మనుష్యులు అతిక్రమించడం వల్లనే!! (యెహెజ్కేలు 14:12-14). పరమతండ్రి దాదాపు 4000 సం॥రాలు క్రితమే చెప్పాడు. నన్ను ద్వేషించువారి విషయంలో మూడు నాలుగు తరములవరకు తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు, నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యి తరములవరకు కరుణించువాడనని సెలవిచ్చుచున్నాడు. మరి ఆజ్ఞలు, కట్టడలు కొట్టివేయబడ్డాయని బరితెగించి తిరుగుతున్న మనుష్యులపట్ల ఆయన కరుణ ఎలా చూపుతాడు? అందుకనే లోకంలో ఎక్కడ చూసిన అన్యాయం, అక్రమం రాజ్యమేలుతున్నాయి. తరచుగా ప్రకృతి వైపరీత్య వార్తలతో మనుషులు భయకంపితులు అవుతున్నారు. నేటి క్రైస్తవులు మాట్లాడితే మెస్సీయగారు మాకు మాదిరి, ఆయన మాట ప్రకారమే జీవించాలని ఉపన్యాసాలు తెగ దంచేస్తారు. కాని ఆచరణలో మాత్రం మెస్సీయగారి మాట, ఆయన బాటకు పూర్తి వ్యతిరేకమైన యాజకులకే యాజకుడు, మెల్కిసెదకు క్రమము చొప్పున నిరంతరము యాజకుడుగా ఉన్న యషువ మెస్సీయ, నేను ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనాలనైనను కొట్టివేయుటకు రాలేదు గాని వాటిని నెరవేర్చడానికే వచ్చానని చెబుతుంటే మెస్సీయ మ్రానుమీద ధర్మశాస్త్రాన్ని కొట్టివేసాడు ఒహో అని వీరు బోధిస్తున్నారు. కేవలం ఆయన యందు విశ్వాసముంచండి చాలు మనం నీతిమంతులమైపోతాం, నిత్యజీవానికి వారసులం అయిపోతామని విశ్వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారు. యషువ మెస్సీయ నొద్దకు ఒకడు వచ్చి బోధకుడా! నిత్యజీవానికి వారసుడవ్వాలంటే ఏం చేయాలి? అని అడిగినప్పుడు మెస్సీయగారు ఏం చెప్పారో ఈ క్రైస్తవబోధకులకు తెలియదా? నిత్యజీవంలోనికి ప్రవేశించాలంటే ఆజ్ఞలు పాటించాలి అని జవాబిచ్చాడా లేక నన్ను నమ్ముకోచాలు అని చెప్పాడా! (మత్తయి 19:16) మరి ఈ బోధకులు ఎందుకు వాక్యవిరుద్ధమైన బోధ చేస్తున్నారు అంటారా! దీనికి జవాబు చాలా సులభం! వీరెవరూ మెస్సీయగారి చేత ఏర్పరచబడలేదు, ఆయన చేత పంపబడలేదు కాబట్టి!! మెస్సీయగారి చేత ఏర్పరచబడినవారికి ఒక ప్రత్యేక పిలుపు, పరిచర్య ఉంటాయి. ఆ పరిచర్యలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులు ఉంటాయి. వారు ఎప్పుడూ పరమతండ్రి యొక్క ఆత్మతో నడిపింపబడుతూ ఉంటారు. కాని నేటిక్రైస్తవ బోధకులలో చాలామంది ఓవర్‌నైట్ పాస్టర్లుగా మారిపోతున్నారు. ఎందుకంటే చాలా సులువుగా డబ్బు, పేరు ప్రతిష్టలు వచ్చేస్తున్నాయి కాబట్టి చాలా మంది బోధకులుగా అవతారాలు ఎత్తేస్తున్నారు. యషువ మెస్సీయను నమ్ముకుని బ్రతికేవారు చాలా తక్కువ అమ్ముకుని బ్రతికేవారు ఎక్కువ. ఎప్పుడో ఇస్కరియోతు యూదా మెస్సీయను 33 వెండి నాణేలకు అమ్ముకున్నాడని యూదా దుర్మార్గుడు, పాపాత్ముడు అంటున్నారు గాని ఈనాడు అంతకు 100రెట్లు డబ్బుకు మెస్సీయగారిని అమ్మేసుకుని బ్రతుకుతున్న కొంతమంది బోధకులు ఇంకెంత దుర్మార్గులో కదా! యూదాగాని నేడు బ్రతికి ఉంటే ఈ బోధకులు బైబిల్‌తో చేసే వ్యాపారాలు చూసి నేనే బెటరేమో అనుకునేవాడు. ఆత్మీయ గ్రుడ్డితనంతో మెస్సీయను తమ స్వంతరక్షకుడుగా చూడలేక మ్రాను వేయించిన యూదులు దుర్మార్గులైతే తమ తప్పుడు బోధలు చేత అనుక్షణం మెస్సీయను మ్రాను వేస్తున్న ఈ బోధకులు ఇంకెంత దుర్మార్గులో మీరే చెప్పండి. నేటి విశ్వాసుల దృష్టి అంతా బోధకులు చేసే ఆడంబరాలు మీదే ఉంటుంది తప్ప వారి బోధ మీద ఉండడంలేదు. తమ బోధకునికి ఎన్ని చర్చిలు ఉన్నాయి? ఎన్ని కార్లు ఉన్నాయి? ఎంత ఆస్తి ఉంది? అన్న విషయమే చూస్తున్నారు. తమ బోధకులు వాక్యప్రకారం బోధిస్తున్నారా? వాక్యప్రకారం జీవిస్తున్నారా? అన్న విషయం పట్టించుకోవడం లేదు. తన ప్రాణం పెట్టైనా మందను కాపాడే తత్వం మెస్సీయ గారిది అయితే తమ కడుపు నింపుకోవడంకోసం తమ మందతో వ్యాపారం చేసే తత్వం క్రైస్తవబోధకులది. ఈ జాడ్యం క్రైస్తవులలోనే అనుకున్నాను గాని ఇప్పుడు యషువ మెస్సీయ నామము అంగీకరించిన వారిలో కూడా కనబడుతున్నది. యషువ మెస్సీయ నామములో కూడ అనేకమంది కాపరులుగా అవతారమెత్తుతున్నారు. పేరుకు ఏవో కారణాలు చెబుతున్నారు గాని వీరి దృష్టి అంతా డబ్బు సంపాదన మీదే. ఈ మధ్య మా సమాజములో పేద విశ్వాసులున్నారని, వారికి ఇళ్లు కట్టించాలని, వారికి బట్టలుకావాలని, బైబిల్స్ కావాలని, సైకిళ్లు కావాలని ఇలా ఎన్నో అవసరాలు ఉన్నాయి అని విదేశీయులకు ఉత్తరాలు వ్రాసి లక్షలకు లక్షలు పోగేసుకుంటున్నారు. వీరు పేదలకు ఇచ్చేది గోరంత తాము తినేది కొండంత!! పైకి మాత్రం వీరు వేదికలమీద ఉపన్యాసాలు దంచేస్తారు. ఇలాంటి నయవంచకులకు పరమతండ్రి తనదైన స్టైలులో బుద్ధి చెబుతాడు. కాబట్టి ఇప్పుడైనా మీ నయవంచన కట్టిపెట్టండి. సేవద్వారా వచ్చే కానుకలతో తృప్తిపడండి. చాలకపోతే పరమతండ్రిని అడగండి. ఆయన మన అవసరాలన్నీ తీర్చగల సమర్థుడు. అంతేగాని మోసాలకు పాల్పడి ఏడంతల నరకానికి గురికాకండి. ఇప్పటికే చాలా సమయం గడిచిపోయింది. లోకము పరమతండ్రిని, ఆయన ఇచ్చిన ఆజ్ఞలను కట్టడలను నిర్లక్ష్యం చేయడం వలన ఎన్నో విపత్తులు సంభవిస్తున్నాయి కాబట్టి జనములలో ఆయనను గురించి ప్రకటన చేయండి. మన రక్షకుని నిజ నామమైన "యషువ మెస్సీయ" నామమును ప్రకటించండి. మోషే ద్వారా అనుగ్రహించబడిన ధర్మశాస్త్ర విధులను గురించి విశ్వాసులకు బోధించండి. ఆయన ఆజ్ఞలు పాటించుట వలన వచ్చే మేలులు పాటించకపోవుట వలన కలిగే శాపాలు స్పష్టంగా సర్వమానవాళికి చాటి చెప్పండి. అప్పుడు మీరు నిత్యజీవానికి వారసులౌతారు. ఆకాశంలో నక్షత్రాలవలె ప్రకాశిస్తారు!!! భూమి, ఆకాశములను సృజించిన సర్వశక్తిమంతుడైన యావె కృప మనకందరికి తోడుగా నుండునుగాక! ఆమేన్!!!

## ఎడిటర్ నోట్

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 100/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. ఈ పత్రిక ప్రస్తుత కాలంలో కేవలం ఒక్క కుటుంబం ద్వారా మాత్రమే 2000 కాపీలు ప్రింట్ చేయబడుచున్నది. పుస్తకములు వ్రాయు సందర్భముగా మీ దశమభాగములను పంపించవలసి ఉన్నది. మన పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడుచుచూ దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. ఈ పరిచర్య (**AOTLE-India, Malikipuram**) కొరకై ప్రార్థించండి.

Isaac E. Kusuma
Online A/C No. ABG 10025001028
Bank Code 0361
Andhra Bank
Malikipuram-533 253, E.G.Dist

Isaac Kusuma
Online A/C No. 30961655735
Bank Code 12692
State Bank of India
Malikipuram-533 253, E.G.Dist

Isaac E. Kusuma
Online A/C No. 62128006892
Bank code 21219
State Bank of Hyderabad
Malikipuram 533 253, E.G.Dist

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved